रीजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India

## భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది


| | | | | |
|---|---|---|---|---|
| सं. १ | नई दिल्ली | गुरुवार | १७ नवंबर, १९९५ / १५ कार्तीक, १९१५ शख | खंड ९ |
| No. 1 | New Delhi | Thursday | 17th November, 1994 / 14th Karthika, 1915 Saka | Vol. 9 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | గురువారము | 17 నవంబర్, 1994 / 14 కార్తీక, 1915 శక | సంపుటము. 9 |


## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 12th January, 1994 / 14th Karthika, 1915 Saka*

The Translations in Telugu of the following, namely :-

(1) The Indian Contracts Act, 1872 (Act No. 9 of 1872) and (2) The Emigration Act, 1983 (Act No. 31 of 1983) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

(శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 12 జనవరి, 1994 / 14 కార్తీక, 1915 శక

ఈ క్రింది చట్టములు: అనగా:--

(1) ది ఇండియన్ కాంట్రాక్టు యాక్టు 1872 (1872 లోని 9వ చట్టము) మరియు (2) ది ఎమిగ్రేషన్ యా 1983 (1983 లోని 31వ చట్టము) యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలమ ప్రచురించబడుచున్నవి. ఇది ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్ట యొక్క 8వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠమైనట్లు భావించవలెను.

# వలస చట్టము, 1983

## (1983 లోని 31వ చట్టము)

(10 సెప్టెంబరు, 1983)

భారత దేశ పౌరులు వలస పోవుటకు సంబంధించిన శాసనమును ఏకీకరించి, సవరించుటకైన చట్టము.

భారత గణరాజ్యపు ముప్పది నాలుగవ సంవత్సరంలో పార్లమెంటుచే ఈ క్రింది విధంగా శాసనము చేయడమైనది:-

## అధ్యాయము I

## ప్రారంభిక

1. (1) ఈ చట్టాన్ని వలస చట్టము, 1983 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ, వర్తింపు మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశానికి విస్తరించును. మరియు భారతదేశం వెలుపలగల భారతదేశ పౌరులందరికి కూడా వర్తించును.

(3) ఇది, కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా నియతంచేయు తేదీన అమలులోనికి వచ్చును. ఈ చట్టమునందలి వేరువేరు నిబంధనలకై వేరువేరు తేదీలను నియతం చేయవచ్చును. అట్టి ఏదేని నిబంధనలో ఈ చట్ట ప్రారంభమును గూర్చిన ఏదేని నిర్దేశమును ఆ నిబంధన యొక్క ప్రారంభమును గూర్చిన నిర్దేశంగా అన్వయించుకొనవలెను.

2. (1) ఈ చట్టములో, సందర్భాన్నిబట్టి అర్థం వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఏ) "ధ్రువపత్రము" అనగా 11వ పరిచ్ఛేదం క్రింద జారీచేసిన రిజిస్ట్రీ ధ్రువపత్రమని అర్థము;

(బీ) "ప్రయాణ సాధనము" అను పదబంధ పరిధిలో జలయానము, వాహనము, నాటుపడవ, మరియు వాయుయానము చేరియుండును;

(సీ) "ఆశ్రితుడు" అనగా వలసదారుకు బంధువైయుండి అతనిపై ఆధారపడిన ఎవరేని వ్యక్తి అని అర్థము;

(డీ) "వలసదారు" అనగా వలసపోదలచిన, లేక వలసపోవు లేక వలస పోయిన ఎవరేని భారతదేశ పౌరుడు అని అర్థము; కాని ఈ పదపరిధిలోనికి ఈ క్రింది వారు రారు:-

(i) వలసదారుని ఆశ్రితుడు - అట్టి ఆశ్రితుడు ఆ వలసదారు వెంట పోయినను లేక వలసదారు శాసనసమ్మతంగా వలసపోయిన దేశంలో అతనితో ఉండు నిమిత్తం ఆ తరువాత వెళ్లినను సరే-

(ii) పదునెనిమిది సంవత్సరాల వయస్సు నిండిన విమ్మట ఎప్పు డైనను, మూడు సంవత్సరాలకు తక్కువకాని కాలావధిపాటు భారతదేశం వెలుపల నివసించిన ఎవరేని వ్యక్తి లేక అట్టి వ్యక్తి యొక్క భార్య/భర్త లేక బిడ్డ;

(ఈ) "వలసదారుల ప్రయాణ సాధనము" అనగా వలసదారులను తీసికొని పోవుటకు లేక విహితపరచిన సంఖ్యకు మించిన వలసదారులను తీసికొనిపోవుటకు ప్రత్యేకంగా కిరాయికి తీసుకున్న ఏదైన ప్రయాణ సాధనమని అర్థము:

అయితే, కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా, ఆ అధిసూచనలో నిర్దిష్టపరచు స్థలమునకు వలసదారులను తీసికొనిపోవు ఏదేని ప్రయాణ సాధనమును వలసదారుల ప్రయాణ సాధనంగా భావించరాదని ప్రఖ్యానించవచ్చును;

(ఎఫ్) "వలసపోవుట" మరియు "వలస" అనగా ఎవరేని వ్యక్తి భారత దేశం వెలుపల ఏదేని దేశంలో లేక స్థలంలో ఏదేని ఉద్యోగం చేపట్టు ఉద్దేశంతో అట్టి ఉద్యోగం చేపట్టుటకైన ఏదేని కరారు లేక ఇతర ఏర్పాట్ల క్రిందనైనను సరే కాకున్నను సరే మరియు భర్తీ ఏజెంటు యొక్క లేక నియోజకుని యొక్క సహాయంతోనైననూ సరే లేకున్ననూ సరే భారతదేశం వెలుపలకు వెళ్ళిపోవుట అని అర్థము;

(జీ) "నియోజకుడు" అనగా భారతదేశం వెలుపల ఏదేని దేశంలో లేక స్థలంలో ఉద్యోగం సమకూర్చు లేక సమకూర్చజూపు ఎవరేని వ్యక్తి అని అర్థము;

(హెచ్) "ఉద్యోగము" అనగా వేతనంప్కైగాని పారితోషికంప్కైగాని (కేంద్ర ప్రభుత్వం క్రింద లేక రాజ్యప్రభుత్వం క్రింద సేవ, ఉపజీవిక లేక పనిలో పెట్టు కొనుటకానట్టి) ఖండం (ఓ) భావం క్రిందికి వచ్చు పనిలో ఏదేని సేవ, ఉపజీవిక లేక ఏదేని రకపు పనిలో పెట్టుకొనుట అని అర్థము; ఈ పదం యొక్క వ్యాకరణాత్మక రూపభేదాలను, సజాతీయ పదాలన్నిటిని తదనుసారంగా అన్వయించుకొనవలెను;

(ఐ) "అధిసూచన" అనగా రాజపత్రంలో ప్రచురించిన అధిసూచన అని అర్థము;

(జే) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమాల ద్వారా విహిత పరచిన అని అర్థము;

(కే) "వలసదారుల సంరక్షకుడు" అనగా 3వ పరిచ్ఛేదం క్రింద నియమించబడిన వలసదారుల సంరక్షకుడు అని అర్థము; ఈ పదపరిధిలో 5వ పరిచ్ఛేదం క్రింద ప్రాధికారం పొందిన వ్యక్తి చేరియుండును;

(యల్) "భర్తీ ఏజెంటు" అనగా నియోజకుని కొరకై భర్తీచేసికొను కార్యకలాపమునందు భారతదేశంలో నియమించబడి, అట్లు భర్తీ అయిన లేక అట్లు భర్తీకాగోరు వ్యక్తులతో వ్యవహరించుటతోపాటు, అట్టి భర్తీకి సంబంధించిన ఏదేని విషయమును గూర్చి ఆ నియోజకునికి ప్రాతినిధ్యంవహించు వ్యక్తి అని అర్థము;

(యమ్) "భర్తీ" అను పదపరిధిలో, భర్తీ నిమిత్తం ఏదేని ప్రకటనను జారీచేయుట, ప్రకటన ద్వారా భారతదేశం వెలుపలి ఏదేని దేశంలో లేక స్థలంలో ఏదేని ఉద్యోగమును సంపాదింపజూపుట లేక సంపాదించుటలో సహాయంచేయుజూపుట

మరియు భారతదేశం వెలుపలి ఏదేని దేశంలో లేక స్థానంలో ఎవరేని వ్యక్తికి ఉద్యోగం కొరకు లేక అట్టి ఉద్యోగానికి సంబంధించి అట్టి వ్యక్తితో ఉత్తర ప్రత్యుత్తరాలు, సంప్రదింపులు జరుపుట, కరారు లేక ఏర్పాటు చేసుకొనుట చేరియుండును;

(యన్) "రిజిస్ట్రీ ప్రాధికారి" అనగా 3వ పరిచ్ఛేదం క్రింద ఈ చట్టము నిమిత్తం రిజిస్ట్రీ ప్రాధికారిగా నియమింపబడిన అధికారి అని అర్థము;

(ఓ) "పని" అనగా-

(i) నైపుణ్యంలేని ఏదేని పని. దీనిలో ఏ రకపుదైనను పారిశ్రామిక లేక వ్యావసాయిక శ్రమ చేరియుండును;

(ii) ఇంటిపనికి సంబంధించిన ఏదేని సేవ;

(iii) ఏదేని హోటలు, రెస్టారెంటు, టీ-హౌస్ లేక ఇతర సార్వజనిక సమాగమ స్థలంలో, మేనేజరు హోదాలో చేయు సేవకానట్టి ఏదేని సేవ;

(iv) ట్రక్కు లేక ఇతర వాహనము డ్రైవరుగా, మెకానిక్కు, టెక్నీషియను లేక నైపుణ్యంగల శ్రామికుడు లేక చేతిపనివాడుగా చేయు పని;

(v) కార్యాలయ సహాయకుడు లేక గణికుడు (అకౌంటెంటు) లేక టైపిస్టు లేక ఆశులిపికుడు (స్టెనోగ్రాఫర్) లేక విక్రయకర్త (సేల్స్‌మన్) లేక నర్సు లేక ఏదేని మిషను ఆపరేటరుగా చేయు పని;

(vi) ఏదేని సినిమాకు (చలనచిత్రానికి) ప్రదర్శనకు లేక మనోరంజనకు సంబంధించిన లేక అందు నిమిత్తమైన పని;

(vii) భారతదేశం వెలుపల ఏదేని వృత్తిపరమైన లేక ఇతర రకపు పనిలో నియోగించబడు భారతదేశ పౌరులను సంరక్షింపవలసిన అవసరాన్ని మరియు ఇతర సంబద్ధ పరిస్థితులనుబట్టి కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా నిర్దిష్ట పరచు ఏదేని వృత్తిపరమైన లేక ఇతర రకపు పని అని అర్థము:

అయితే, సాధారణంగానైనను లేక ఏదేని ప్రత్యేక దేశానికి లేదా స్థలానికి సంబంధించియైనను పైన పేర్కొనబడిన ఏదేని పనివర్గములలో దేని యందైనను దాని ఏదేని ఉపవర్గమునందైనను ఉద్యోగమును గూర్చి వర్తింపదగు సేవాషరతులను (ఇతర సంబంధిత పరిస్థితులను) దృష్టియందుంచుకొని కేంద్ర ప్రభుత్వం, అట్టి వర్గపు పనిని లేదా ఉపవర్గపు పనిని ఈ నిర్వచనపు భావంలోని పనిగా భావింపరాదని అధిసూచన ద్వారా ప్రకటించుట అవశ్యకమని అభిప్రాయపడినచో, అది, అట్లు ప్రకటించవచ్చును.

(2) ఏదేని ప్రాంతానికి సంబంధించి, ఆ ప్రాంతంలో అమలులోలేని ఏదేని శాసనమును గూర్చి ఈ చట్టములోని ఏదేని నిర్దేశమును, ఆ ప్రాంతంలో తత్సమానమైన శాసనము ఏదేని అమలులోనున్నచో, దానిని గూర్చిన నిర్దేశంగా అన్వయించుకొనవలెను.

## అధ్యాయము 2

## వలస ప్రాధికారులు

వలసదారుల సంరక్షకులు.

3. (1) కేంద్ర ప్రభుత్వం ఈ చట్టము నిమిత్తం అధిసూచన ద్వారా, వలసదారుల మహా సంరక్షకుని మరియు తాము సబబని భావించునంత మంది వలసదారుల సంరక్షకులను నియమించవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వం సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, అట్లు నియమించబడిన వలసదారుల సంరక్షకుని ప్రాధికారం ఏ ప్రాంతానికి విస్తరించునో ఆ ప్రాంతాన్ని నిర్వచించవచ్చును. మరియు ఒకే ప్రాంతానికి ఇద్దరు లేక అంత కెక్కువ మంది వలసదారుల సంరక్షకులు నియమించబడినయెడల అట్టి ఉత్తరువు ద్వారా, ఆ ప్రాంతానికి సంబంధించి ఈ చట్టము క్రింద నిర్వహించవలసిన పనిని పంపిణీ చేయుటకు మరియు కేటాయించుటకు కూడ నిబంధనలు చేయవచ్చును.

(3) వలసదారుల సంరక్షకులు, ఈ చట్టము ద్వారా లేక దాని క్రింద తమకు కేటాయించిన కృత్యములను, వలసదారుల మహా సంరక్షకుని సాధారణ అధీక్షణ మరియు నియంత్రణ క్రింద నిర్వర్తించవలెను.

(4) వలసదారుల మహా సంరక్షకుడు, ఈ చట్టము ద్వారా లేక, దాని క్రింద తనకు కేటాయించిన ప్రత్యేక కృత్యములకు అదనంగా ఎవరేని వలసదారుల సంరక్షకునకు కేటాయించిన కృత్యములన్నింటిని లేక వాటిలో వేటినైనను కూడ నిర్వర్తించవచ్చును.

వలసదారుల సంరక్షకుల సాధారణ కర్తవ్యములు.

4. ఈ చట్టములోని ఇతర నిబంధనలకు లోబడి, ప్రతి వలసదారుల ప్రతియొక సంరక్షకుడు, ఈ చట్టము ద్వారా లేక దాని క్రింద తనకు కేటాయించిన ప్రత్యేక కర్తవ్యములకు అదనంగా—

(ఏ) వలసపోవుటకు ఉద్దేశించు వారందరిని మరియు వలసదారులందరిని సంరక్షించవలెను మరియు వారికి సలహానొసగి సహాయపడవలెను;

(బి) తనకు సాధ్యమైనంతమేరకు, ఈ చట్టము యొక్క మరియు దీని క్రింద చేసిన నియమాల యొక్క నిబంధనలన్నియు పాటించునట్లు చూడవలెను;

(సి) విహితపరచునట్టి మేరకు మరియు అట్టి రీతిగా—

(i) ఏదేని వలసదారుల ప్రయాణ సాధనమును, లేక

(ii) ఎవరేని వలసపోవుటకు ఉద్దేశించు వారెవరైనను లేక వలసదారులు ఏదేని ఇతర ప్రయాణ సాధనం ద్వారా భారతదేశం నుండి భారతదేశం వెలుపలి ఏదేని స్థలానికి వెళ్ళుచున్నారని లేక భారతదేశం వెలుపలి స్థలం నుండి భారతదేశానికి తిరిగి వచ్చుచున్నారని తాను విశ్వసించుటకు కారణమున్నచో, అట్టి ఏదేని ఇతర ప్రయాణ సాధనమును—

తనిఖీ చేయవలెను;

(డి) వలసదారులు, వలసపోవు దేశానికి జరిపిన సముద్ర ప్రయాణంలో లేక ప్రయాణంలో మరియు వారు ఆదేశంలో నివసించిన కాలావధిలో, మరియు భారతదేశానికి తిరిగి వచ్చుటకు జరిపిన సముద్ర ప్రయాణంలో లేక ప్రయాణంలో కూడ వారిపట్ల జరిగిన వ్యవహారణను గురించి పరిశీలన జరిపి, దానిపై వలసదారుల మహా సంరక్షకునికి గాని విహితపరచునట్టి ఇతర ప్రాధికారికి గాని రిపోర్టు చేయవలెను;

(ఈ) భారతదేశానికి తిరిగివచ్చిన వలసదారులకు తాను యుక్తరీతిని చేయగలుగునంతమేరకు సహాయం చేయవలెను మరియు సలహా నొసగవలెను.

సంరక్షకుని కృత్యములను నిర్వర్తించుట కొరకై వ్యక్తులకు ప్రాధికారమొసగుటకు అధికారము.

5. కేంద్ర ప్రభుత్వం, వలసదారుల, లేక వలసపోవుటకు ఉద్దేశించువారల హితము దృష్ట్యా ఈ చట్టము క్రింద వలసదారుల సంరక్షకుని కృత్యములన్నిటిని గాని లేక వేటినైననుగాని నిర్వర్తించుట కొరకై ఎవరేని వ్యక్తికి ప్రాధికారమొసగుట ఆవశ్యకమని అభిప్రాయపడినచో, అట్లు ప్రాధికారమొసగవచ్చును.

వలస తనిఖీ స్థలములు (చెక్-పోస్టులు).

6. (1) కేంద్ర ప్రభుత్వం, ఈ చట్టపు నిబంధనల ఉల్లంఘనను నివారించు లేక అదుపుచేయు దృష్టితో, నిర్దిష్టపరచబడునట్టి స్థలములందు, అట్టి సంఖ్యలో వలస తనిఖీ స్థలాలను (చెక్-పోస్టులు) నెలకొల్పుట ఆవశ్యకమని భావించునెడల, అధిసూచన ద్వారా, అట్టి వలస తనిఖీ స్థలాలను (చెక్-పోస్టులను) నెలకొల్పవచ్చును.

(2) కేంద్ర ప్రభుత్వం, ఈ విషయంలో చేసిన సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, కేంద్ర ప్రభుత్వాధికారిగాని రాజ్య ప్రభుత్వాధికారిగాని, ఉప పరిచ్ఛేదం (1) క్రింద నెలకొల్పిన వలస తనిఖీ స్థలం (చెక్-పోస్టు) బాధ్యత వహించు అధికారిగా నియమించవచ్చును.

(3) వలస తనిఖీ స్థలం బాధ్యతవహించు అధికారి, ఎవరి అధికారితా పరిధి యొక్క స్థానిక హద్దులలోపల ఆ వలస తనిఖీ స్థలం వున్నదో అట్టి వలసదారుల సంరక్షకుని సాధారణ నియంత్రణ మరియు పర్యవేక్షణకు లోబడి యుండవలెను.

ఇతర వలస అధికారులు మరియు సిబ్బంది.

7. కేంద్ర ప్రభుత్వం, వలసదారుల మహా సంరక్షకుడు, మరియు వలసదారుల సంరక్షకులు ఈ చట్టము క్రింద తమ తమ కర్తవ్యములను నిర్వర్తించడంలో వారికి సహాయపడుటకై, తాను సబబని తలచునట్టి ఇతర అధికారులను, ఉద్యోగులను (ఇందు ఇటు పిమ్మట వలస అధికారులు మరియు వలస ఉద్యోగులు అని నిర్దేశింపబడిన వారిని) నియమించవచ్చును.

వలస అధికారులు పబ్లికు సేవకులై యుండుట. 1860లో 45.

8. ఈ చట్టము క్రింద నియమించిన వలసదారుల మహా సంరక్షకుడు, వలసదారుల సంరక్షకులు, వలస తనిఖీ స్థలాల (చెక్-పోస్టుల) బాధ్యతవహించిన అధికారులు, వలస అధికారులు, వలస ఉద్యోగులు భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదపు భావములో పబ్లికు సేవకులైయుందురు.

## అధ్యాయము 3

## భర్తీ ఏజెంట్ల రిజిస్ట్రీ

రిజిస్ట్రీ ప్రాధికారి.

9. కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా, వలసదారుల మహా సంరక్షకుని గాని వలసదారుల సంరక్షకుని కంటె పై హోదాగల ఆ ప్రభుత్వం యొక్క ఎవరేని ఇతర అధికారినిగాని ఈ చట్టము నిమిత్తం రిజిస్ట్రీ ప్రాధికారిగా నియమించవచ్చును.

(చెల్లెడి) ధ్రువపత్రం లేకుండ ఏ వ్యక్తియు థర్డ్ ఏజెంటుగా పనిచేయరాదు.

10. ఈ చట్టములో నిబంధనలు వేరువిధంగా ఉన్ననే తప్ప, థర్డ్ ఏజెంటు ఎవరును, ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట రిజిస్ట్రి ప్రాధికారి ఈ విషయంలో జారీచేసిన ధ్రువపత్రం క్రింద మరియు దాని ననుసరించి తప్ప, థర్డ్ కార్యకలాపాలను ప్రారంభించరాదు లేక కొనసాగించరాదు:

అయితే; ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వం థర్డ్ ఏజెంటు కార్యకలాపాలను సాగించుచున్న వ్యక్తి, అట్టి ప్రారంభం నుండి ఒక కాలావధి వరకు మరియు అతడు సదరు ఒక మాసపు కాలావధి లోపల ఈ చట్టము క్రింద అట్టి ధ్రువపత్రం కొరకు దరఖాస్తు పెట్టుకొనియుండి అట్టి దరఖాస్తు విహిత ప్రరూపంలో విహిత వివరాలను కలిగియున్నచో రిజిస్ట్రి ప్రాధికారి ఆ దరఖాస్తును పరిష్కరించువరకు, ఆ కార్యకలాపాలను కొనసాగించవచ్చును.

రిజిస్ట్రికొరకు దరఖాస్తు.

11. (1) రిజిస్ట్రికొరకు దరఖాస్తు, విహిత ప్రరూపంలో రిజిస్ట్రి ప్రాధికారికి పెట్టుకొనవలెను. ఆ దరఖాస్తులో, దరఖాస్తుదారుని ఆర్థిక సోమత, విశ్వసనీయత, అతడు తన కార్యకలాపాలను సాగించుటకు ఉద్దేశించిన ఆవరణలు, థర్డ్‌చేయుటకు అతని వద్దగల సదుపాయాలు, (ఇంతకుపూర్వమే అతనికి ఈ అధ్యాయం క్రింద ఏదైన ధ్రువపత్రం జారీఅయినదా అయినచో ఆ ధ్రువపత్రం రద్దుచేయబడినదా అను సమాచారంతో సహా) అతని పూర్వపు నడత, థర్డ్‌చేయుటకు పూర్వానుభవం ఏదైనవున్నచో అది, మరియు ఇతర సంబంధిత విషయాలు — వీటిని గూర్చి విహిత పరచునట్టి వివరాలను పొందుపరచవలెను; మరియు విహితపరచిన ఫీజు చెల్లింపు నకు సాక్ష్యధారమగు రసీదును మరియు రిజిస్ట్రి దరఖాస్తులో గాని దానితోపాటు గాని అందజేసిన ఏదేని సమాచారం ఏ విషయంలోనైనను తప్పుడుదని లేక సరియైనది కాదని కనుగొనబడిన సందర్భంలో, విహిత ప్రక్రియ ననుసరించి ఎప్పుడైనను ఆ ధ్రువపత్రం రద్దు చేయబడుటకు లోనగునని విహిత ప్రరూపంలో ఒక వచన బంధమును జతపరచవలెను:

అయితే, 14వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (6) క్రింద నిరర్హుడైన వ్యక్తి నుండి, అట్టి నిరర్హతా కాలావధి ముగియువరకు ఈ ఉపపరిచ్ఛేదం క్రింద ఎట్టి దరఖాస్తును గ్రహించరాదు.

(2) అట్టి దరఖాస్తు అందిన మీదట, రిజిస్ట్రి ప్రాధికారి—

(ఏ) దరఖాస్తు విహిత ప్రరూపంలోలేనిచో లేక విహిత వివరాలు ఏవేని అందు లేనిచో ఆ దరఖాస్తును దరఖాస్తుదారునికి వాపసు చేయవలెను;

(బీ) దరఖాస్తు, విహిత ప్రరూపంలో ఉండి, విహితపరచిన వివరాలు అందు ఉన్నచో, దరఖాస్తు పెట్టుకొనిన ధ్రువపత్రం మంజూరగుటకు అతడు అర్హుడని దరఖాస్తుదారుకు, తెలియజేయవలెను; విన్నవించుకొనుటకు దరఖాస్తుదారుకు అవకాశమునిచ్చిన పిమ్మట ఉపపరిచ్ఛేదం (3) క్రింద దరఖాస్తుదారు సమకూర్చవలసిన ప్రతిభూతి మొత్తమును నిర్ధారణ చేయవలెను.

(3) రిజిస్ట్రి ప్రాధికారి, తాను ఉపపరిచ్ఛేదం (2) క్రింద దరఖాస్తుదారుకు జారీచేయదలచిన ధ్రువపత్రపు నిబంధనలు మరియు షరతులు తగు రీతిగా నిర్వర్తించునట్లు చేయుటకు మరియు ఈ చట్టము యొక్క మరియు ఈ చట్టము క్రింద చేసిన నియమాల యొక్క నిబంధనలు పాటించునట్లు చేయుటకు

మరియు దరఖాస్తుదారు భర్యేదేయు వలసదారులలో ఎవర్నైనను భారతదేశానికి తిరిగి పంపివేయబడు సందర్భంలో వేయవలసియుండు వ్యయములను భరించుటకు, దరఖాస్తుదారు సమకూర్చవలసిన (ఎట్టి సందర్భంలోను ఒక లక్ష రూపాయలకు తక్కువకాకుండ) ప్రతిభూతి మొత్తమును ఈ విషయంలో చేసిన నియమాల ననుసరించి నిర్ధారణ చేయవలెను.

(4) రిజిస్ట్రి ప్రాధికారి ఏ తేదీన అట్టి ప్రతిభూతిని సమకూర్చవలసినదిగా దరఖాస్తుదారును కోరునో ఆ తేదీ నుండి ఒక మాసం కాలావధిలోపల అతడు ఉప పరిచ్ఛేదం (3) క్రింద నిర్ధారణ చేసిన ప్రతిభూతి మొత్తమును, విహిత రీతిగా సమకూర్చినచో, అతడు దరఖాస్తు పెట్టుకొనిన ధ్రువపత్రమును, కోరిన ప్రతిభూతిని అతడు సమకూర్చినాడని దానిపై వ్రాసి జారీచేయవలెను.

(5) దరఖాస్తుదారు, ఉపపరిచ్ఛేదం (4)లో నిర్దిష్టపరచిన కాలావధి లోపల తాను సమకూర్చవలసిన ప్రతిభూతిని సమకూర్చనిచో, ఆ కాలావధి ముగిసిన తేదీన రిజిస్ట్రి ప్రాధికారి అతని దరఖాస్తును త్రోసిపేసినట్లు భావించవలెను.

12. 11వ పరిచ్ఛేదం క్రింద జారీచేసిన ధ్రువపత్రము— రిజిస్ట్రి నిబంధనలు మరియు షరతులు.

(ఏ) విహితపరచిన ప్రరూపంలో ఉండవలెను;

(బీ) అయిదు సంవత్సరాలకు మించకుండ విహితపరచిన కాలావధిపాటు శాసనమాన్యత కలిగియుండును;

అయితే, ఏదేని ధ్రువపత్రమును—

(i) ఆ ధ్రువపత్రం ఎవరికి జారీఅయినదో ఆ వ్యక్తి, విహిత కాలావధి కంటె తక్కువ కాలావధికి జారీచేయవలెనని కోరుచో; లేక

(ii) రిజిస్ట్రి ప్రాధికారి, ఏదేని కేసులో ఏవేని కారణాలనుబట్టి ఆ ధ్రువపత్రమును తక్కువ కాలావధికి జారీచేయవలెనని భావించుచో, ఆ కారణాలను దరఖాస్తుదారుకు వ్రాతమూలకంగా తెలియజేసి—

విహిత కాలావధి కంటె తక్కువ కాలావధికి ఆ ధ్రువపత్రమును జారీ చేయవచ్చును;

(సీ) ప్రత్యేకించి భర్తీని గురించి తాను భర్తీచేసిన లేక వలసపోవుటకు సహాయం చేసిన వ్యక్తులు, సంబంధించిన నియోజకులు, భర్తీకి సంబంధించి చేసుకొనిన కాంట్రాక్టులు మరియు ఇతర ఏర్పాట్లు — వీటిని గురించి ధ్రువ పత్రధారి తన ఆర్థిక వ్యవహారాల వివరాలు కలిగిన విహిత రికార్డులను వ్రాసి యుంచుటతో సహా, విహితపరచబడు ఇతర నిబంధనలకు, షరతులకు లోబడి యుండ వలెను:

అయితే, విహితపరచిన నిబంధనలు మరియు షరతులకు అదనంగా, ఈ చట్టపు ప్రయోజనాలను సాధించుటకు ఏదేని ప్రత్యేక కేసులో రిజిస్ట్రి ప్రాధికారి విధించు ఇతర నిబంధనలు మరియు షరతులు ధ్రువపత్రంలో ఉండవచ్చును.

రిజిస్ట్రీని నవీకరించుట.

13. ధ్రువపత్రమును ఆయా సమయములందు నవీకరించవచ్చును; ఈ చట్టము యొక్కయు దీని క్రింద చేసిన నియమాల యొక్కయు (ఫీజులను గూర్చిన నిబంధనలతో సహా) నిబంధనలు ధ్రువపత్రం జారీచేయుటకు ఎట్లు వర్తించునో అట్లే దానిని నవీకరించుటకు వర్తించును:

అయితే, ఏ ధ్రువపత్రమునుగాని, దానిని నవీకరించకుండినచో శాసన మాన్యతను (చెల్లుబాటు) కోల్పోయియుండెడి తేదీకి పూర్వం మూడుమాసాల కంటె తక్కువ కాకుండ దాని నవీకరణకొరకై దరఖాస్తు పెట్టుకొనిననే తప్ప నవీకరించరాదు:

అంతేకాక, ఏదేని ధ్రువపత్రమును నవీకరించకుండినచో అది శాసన మాన్యతను (చెల్లుబాటు) కోల్పోయియుండెడి తేదీకి పూర్వం మూడు మాసాలలో ఎప్పుడైనను ఆ ధ్రువపత్రపు నవీకరణ కొరకు పెట్టుకొనిన ఏదేని దరఖాస్తును, సదరు కాలావధికి పూర్వం పెట్టుకొనకుండుటకు తనకు చాలినంత కారణం ఉన్నదని దరఖాస్తుదారు రిజిస్ట్రీ ప్రాధికారిని తృప్తిపరచినచో, రిజిస్ట్రీ ప్రాధికారి ఆ దరఖాస్తును గ్రహించవచ్చును.

ధ్రువపత్రమును రద్దుచేయుట, నిలిపి ఉంచుట మొదలగునవి.

14. (1) రిజిస్ట్రీ ప్రాధికారి ఏ ధ్రువపత్రమునైనను ఈ క్రింది ఏదేని ఒక లేక అంతకెక్కువ ఆధారాలపై రద్దుచేయవచ్చును; మరియు ఇతర ఏ ఆధారంపై గాని రద్దు చేయరాదు, అవేవనగా:-

(ఏ) ధ్రువపత్రధారి తన కార్యకలాపాలను సాగించిన రీతినిబట్టి లేక దిగజారిపోయిన అతని ఆర్థిక పరిస్థితిని బట్టి, భర్తీచేయుటకు అతని వద్ద గల సదుపాయాలనుబట్టి, ధ్రువపత్రధారి ఆ ధ్రువపత్రమును ఇకమీదట కలిగియుండుటకు తగిన వ్యక్తి కాదు;

(బీ) ధ్రువపత్రధారి భారతదేశ హితములకు భంగకరమగు ప్రయోజనముల కొరకు లేక పబ్లిక్ విధానమునకు విరుద్ధమైన ప్రయోజనముల కొరకు వలసదారులను భర్తీ చేసినాడు;

(సీ) ధ్రువపత్రధారిపై ధ్రువపత్రం జారీ అయిన తరువాత, నైతిక పతనంతో కూడిన ఏదేని అపరాధమునకై భారతదేశంలో దోషస్థాపన చేయుట జరిగింది;

1922 లోని 7.

(డీ) ధ్రువపత్రధారి, ధ్రువపత్రం జారీ అయిన తరువాత, ఈ చట్టము క్రింద వలస చట్టము, 1922 లేక పాస్‌పోర్టులు, విదేశీమారక ద్రవ్యం, ఔషధాలు, మత్తు పదార్థాలు, లేక అక్రమ రవాణాలకు సంబంధించిన ఏదేని ఇతర శాసనం క్రింది ఏదేని అపరాధమునకై భారతదేశంలోని ఏదేని న్యాయస్థానంచే దోషస్థాపితుడై అందుకు సంబంధించి ఆరు మాసములకు తక్కువ కాకుండ కారావాసంతో శిక్షింపబడినాడు;

(ఈ) ఏదేని ముఖ్యమైన సంగతిని తప్పుగా తెలియజేసినందువలన లేక దాచియుంచినందువలన ధ్రువపత్రమును జారీచేయుట లేక నవీకరించుట జరిగినది;

(యఫ్) ధ్రువపత్రధారి, ఆ ధ్రువపత్రంలోని ఏదేని నిబంధనలను మరియు షరతులను ఉల్లంఘించినాడు;

(జీ) కేంద్ర ప్రభుత్వం యొక్క అభిప్రాయము ననుసరించి, ఏదేని విదేశంతో భారతదేశానికి గల స్నేహ సంబంధాల హితము దృష్ట్యా లేక జనసామాన్యం హితము దృష్ట్యా ధ్రువపత్రమును రద్దు చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

(2) రిజిస్ట్రి ప్రాధికారి వ్రాసియుంచవలసిన కారణాలనుబట్టి ఏదేని ధ్రువపత్రమును ఉపపరిచ్ఛేదం (1)లో పేర్కొనిన ఆధారాలలో దేనిపైనైనను రద్దు చేయు ప్రశ్న పర్యాలోచనలో వుండగా, దాని అమలును నిలిపివేయుట ఆవశ్యకమని అభిప్రాయపడినయెడల, రిజిస్ట్రి ప్రాధికారి, వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా ముప్పది దినములకు మించకుండ ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచిన కాలావధిపాటు ధ్రువపత్రపు అమలును నిలిపివేసి, రిజిస్ట్రిని రద్దు చేయవలెనా అను ప్రశ్నను నిర్ధారణ చేయువరకు ధ్రువపత్రం యొక్క నిలుపుదలను ఎందుకు పొడిగించరాదో, అట్టి ఉత్తరువు అందిన తేదీ నుండి పదున్నైదు దినముల లోపల కారణం చూప వలసినదిగా ఆ ధ్రువపత్రధారి కోరవచ్చును.

(3) ధ్రువపత్రధారిపై ఈ చట్టము క్రింది అపరాధమునకై దోషస్థాపన చేయు న్యాయస్థానం కూడ ఆ ధ్రువపత్రమును రద్దు చేయవచ్చును:

అయితే, అపీలులోగాని ఇతర విధంగా గాని దోషస్థాపనను త్రోసి పుచ్చినచో, ఉపపరిచ్ఛేదం (3) క్రింద రద్దు ప్రభావశూన్యమగును.

(4) ధ్రువపత్రమును రద్దుచేయు ఉత్తరువును ఉపపరిచ్ఛేదం (3) క్రింద అపీలు న్యాయస్థానంగాని, పునరీక్షణాధికారాలను వినియోగించుచున్న న్యాయస్థానం గాని చేయవచ్చును.

(5) సందర్భానుసారంగా రిజిస్ట్రి ప్రాధికారి లేక న్యాయస్థానం, ధ్రువ పత్రమును రద్దుచేయుచు లేక నిలిపివేయుచు ఉత్తరువు చేయుటకు పూర్వం ధ్రువ పత్రధారి భర్తీ ఏజెంటుగ తన కార్యకలాప నిర్వహణానుక్రమంలో ఏదేని వ్యవహారం జరిపియుండినట్టి వలసదారుల మరియు ఇతర వ్యక్తుల హితములను రక్షించుటకు చేయబడవలసిన నిబంధనలను గూర్చిన మరియు ఏర్పాట్లను గూర్చిన ప్రశ్నను పర్యాలోచించవలెను. మరియు (అట్టి వలసదారులను మరియు ఇతర వ్యక్తులందరిని గూర్చియైనను వారిలో ఎవరిని గూర్చియైనను ధ్రువపత్రధారి తన కార్యకలాపమును సాగించుటకై అనుమతించు ఉత్తరువులతో సహా), ఈ విషయంలో తాను ఆవశ్యకమని భావించునట్టి ఉత్తరువులు చేయవచ్చును.

(6) ఎవరేని వ్యక్తికి జారీచేసిన ధ్రువపత్రమును ఈ పరిచ్ఛేదం క్రింద రద్దుచేసినయెడల, అట్లు రద్దైన తేదీ నుండి రెండు సంవత్సరాల కాలవధి ముగియు వరకు, అట్టి వ్యక్తి ఈ అధ్యాయం క్రింద మరియొక ధ్రువపత్రమునకై ఏదేని దరఖాస్తు పెట్టుకొనుటకు అర్హుడు కాడు.

## అధ్యాయము 4

## నియోజకులు భర్తీచేయుటకు పర్మిట్లు (అనుజ్ఞా పత్రాలు)

15. (1) కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా, వలసదారుల మహా సంరక్షకునిగాని వలసదారుల సంరక్షకుని కంటె పై హోదాగల ఆ ప్రభుత్వం యొక్క ఎవరేని ఇతర అధికారిని గాని ఈ అధ్యాయం క్రింద పర్మిట్లను జారీ చేయుటకు (ఇందులో ఇటు పిమ్మట సమర్థ ప్రాధికారిగా నిర్దేశించబడిన) ప్రాధికారిగా నియమించవచ్చును. సమర్థ ప్రాధికారి.

(2) ఉపపరిచ్ఛేదం (1)లో ఏమి ఉన్నప్పటికినీ, కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా, భారతదేశం వెలుపల ఏదేని దేశంలో లేక స్థలంలో ఆ ప్రభుత్వం క్రింద నియోజకుడైన ఎవరేని వ్యక్తిని, సమర్థ ప్రాధికారి యొక్క అధికారాలను వినియోగించి, అట్టి దేశంలో లేక స్థలంలో ఉద్యోగానికై భారతదేశపు పౌరుని ఎవరినైనను భర్తీచేసుకొను నిమిత్తం భారతదేశ పౌరులుకాని నియోజకులకు ఈ అధ్యాయం క్రింద పర్మిట్లను (అనుజ్ఞాపత్రాలు) జారీచేయుటకు ప్రాధికారము నొసగవచ్చును; అట్లు ప్రాధికారం పొందిన వ్యక్తి, ఈ అధ్యాయం క్రింద తాను జారీ చేసిన ప్రతియొక పర్మిటు (అనుజ్ఞాపత్రం) నకలును తగురీతిగా ధ్రువీకరించి వలసదారుల మహా సంరక్షకునికి పంపవలెను.

**నియోజకులు భర్తీ ఏజెంట్ల ద్వారా గాని పర్మిటు (అనుజ్ఞ పత్రం) క్రింద గాని భర్తీ చేయ వలసి ఉండుట.**

16. ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద వేరు విధంగా నిబంధింపబడిననే తప్ప, ఏ నియోజకుడు గాని–

(ఏ) భర్తీచేయుటకు ఈ చట్టము క్రింద సమర్థుడైన భర్తీ ఏజెంటు ద్వారా తప్ప, లేక

(బీ) ఈ అధ్యాయం క్రింద ఈ విషయంలో జారీ అయిన శాసనమాన్య (చెల్లెడి) పర్మిటు (అనుజ్ఞాపత్రము) ననుసరించి తప్ప–

భారతదేశం వెలుపలగల ఏదేని దేశంలో లేక స్థలంలో ఉద్యోగానికి భారతదేశ పౌరుని ఎవరినిగాని భర్తీ చేసుకొనరాదు.

**పర్మిటు (అనుజ్ఞ పత్రం) పొందు ప్రక్రియ.**

17. (1) ఈ అధ్యాయం క్రింద పర్మిటు (అనుజ్ఞాపత్రము) పొందగోరు నియోజకుడు ఆ విషయంలో విహిత ప్రరూపంలో సమర్థ ప్రాధికారికి దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

(2) అట్టి దరఖాస్తు అందిన మీదట సమర్థ ప్రాధికారి, ఈ విషయంలో చేసిన ఏవేని నియమాలకు లోబడి, తాను ఆవశ్యకమని భావించు పరిశీలన జరిపి, ఏ పర్మిటు (అనుజ్ఞాపత్రము) కొరకు దరఖాస్తు పెట్టుకొనబడినదో ఆ పర్మిటును మంజూరు చేయవలెను లేక ఆ దరఖాస్తును త్రోసివేయవలెను:

అయితే సమర్థ ప్రాధికారి పర్మిట్లను, మంజూరు చేయుటకు పూర్వం ప్రతిభూతి సమకూర్చుటను గురించిన షరతులను మరియు దరఖాస్తుదారుచే భర్తీ చేయబడగల భారతదేశ పౌరుల హితము దృష్ట్యా, వ్రాసియుంచవలసిన కారణాలను బట్టి ఆ ప్రాధికారి ఆవశ్యకమని భావించు ఇతర షరతులతో సహా విహితపరచినట్టి షరతులను పాటించవలసినదని దరఖాస్తుదారును కోరవచ్చును.

17. (3) ఈ చట్టపు ఇతర నిబంధనలకు లోబడి, సమర్థ ప్రాధికారి ఉపపరిచ్ఛేదం (1) క్రింది దరఖాస్తును ఈ క్రింది ఏదేని ఒకటి లేదా అంతకెక్కువ ఆధారాలపై త్రోసివేయవచ్చును. ఇతర ఏ ఆధారంపైగాని త్రోసివేయరాదు; అవేవనగా–

(ఏ) దరఖాస్తు, అన్నివిధాల సమగ్రంగా లేదు లేక దరఖాస్తులో తెల్పిన ముఖ్యమైన వివరాలు యథార్థం కావు;

(బీ) దరఖాస్తుదారు, భర్తీచేసుకొనిన లేక భర్తీ చేసుకొనదలచిన వ్యక్తులకు ఇవ్వజూపిన ఉద్యోగపు నిబంధనలు మరియు షరతులు విభేదాత్మకంగా లేక శోషణకు గురిచేయునవిగా ఉన్నవి;

(సి) దరఖాస్తుదారు ఇవ్వజూపిన ఉద్యోగం, భారతదేశపు శాసనాల ననుసరించి న్యాయసమ్మతంకాని స్వభావంకలదిగా లేక భారతదేశపు పబ్లిక్కు విధానానికి (పాలసీకి) విరుద్ధమైనదిగా లేక మానవ గౌరవమును సభ్యతను అతిక్రమించు నదిగా ఉన్నది;

(డి) దరఖాస్తుదారుని పూర్వపునడత, అతని ఆర్థిక స్థితి, అతని వద్దగల సదుపాయాలు, గతంలో అతడు నియోగించిన వ్యక్తులు పనిచేసిన లేక నివసించిన పరిస్థితులు - వీటి దృష్ట్యా, అతనికి అనుజ్ఞాపత్రం జారీచేయడం ప్రజా హితమునకు గాని అతడు భర్తీచేసుకొను వ్యక్తుల హితమునకు గాని మంచిది కాదు;

(ఇ) దరఖాస్తుదారు, భర్తీచేసుకొనిన వ్యక్తులను నియోగించుటకు ప్రతిపాదించిన దేశంలో లేక స్థలంలో నెలకొనివున్న పరిస్థితుల దృష్ట్యా అట్టి ఉద్యోగం చేపట్టుటకై వలసపోవుట భారతదేశపు ఏ పౌరుని హితమునకైనను మంచిది కాదు.

(4) సమర్థ ప్రాధికారి, దరఖాస్తును త్రోసివేయుచు ఉపపరిచ్ఛేదం (2) క్రింద ఉత్తరువు చేయునెడల, అట్టి ఉత్తరువు చేయుటకు గల కారణాల సంక్షిప్త కథనమును అతడు వ్రాసియుంచవలెను. మరియు దరఖాస్తుదారు అడిగిన మీదట దాని నకలు నొకదానిని అతనికి ఈయవలెను:

అయితే, సమర్థ ప్రాధికారి, విదేశంతో గల స్నేహ సంబంధాల హితము దృష్ట్యా లేక జనసామాన్యం హితము దృష్ట్యా, అట్టి నకలును నిరాకరించుట ఆవశ్యకమని లేక ఉపయుక్తమని అభిప్రాయపడినచో దానిని నిరాకరించవచ్చును. లేక సందర్భానుసారంగా, ఆ కథనంలో తాను సబబని భావించునట్టి భాగాల నకలును మాత్రమే ఈయవచ్చును.

18. 17వ పరిచ్ఛేదం క్రింద జారీ అయిన పర్మిటు (అనుజ్ఞాపత్రం) అది జారీ అయిన తేదీ నుండి ఒక సంవత్సరానికి మించకుండ విహితపరచబడినట్టి కాలావధి ముగియువరకు లేక ఎవరి భర్తీకొరకై అట్టి పర్మిటు (అనుజ్ఞాపత్రం) జారీ అయినదో, ఆ వ్యక్తుల భర్తీపూర్తియగు వరకు - ఈ రెండింటిలో ఏది ముందో అప్పటివరకు - శాసనమాన్యతను (చెల్లుబాటు) కలిగియుండును; పర్మిటు (అనుజ్ఞాపత్రం) శాసన మాన్యత (చెల్లుబాటు) కాలావధి.

అయితే, పర్మిటుగల వ్యక్తి చాలినంత కారణం వలన విహిత కాలావధి ముగియుటకు పూర్వమే అట్టి భర్తీని పూర్తిచేయజాలనియెడల, విహిత ప్రాధికారి, ఈ విషయంలో చేయబడిన నియమాలకులోబడి తడవకు మూడు మాసాలకు మించకుండ మరికొంత కాలావధికి లేక కాలావధులకు ఆ పర్మిటుయొక్క శాసనమాన్య (చెల్లుబాటు) కాలావధిని పొడిగించవచ్చును.

19. 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (2) క్రింద ప్రాధికారం పొందిన వ్యక్తి నుండి పొందిన ఏదేని పర్మిటు (అనుజ్ఞాపత్రం) దాని ధ్రువీకృత నకలును వలసదారుల మహా సంరక్షకునికి విహితరీతిలో దాఖలు చేసిననే తప్ప, చెల్లదు. కొన్ని పర్మిట్ల (అనుజ్ఞాపత్రాల) రిజిస్ట్రీ.

20. 14వ పరిచ్ఛేదంలో పేర్కొనిన ధ్రువపత్రమును రద్దుచేయుటకు లేక నిలిపివేయుటకు సంబంధించిన అందలి నిబంధనలు, (రిజిస్ట్రీ) ప్రాధికారిని గూర్చి ఆ పరిచ్ఛేదంలోని నిర్దేశాలను ఈ అధ్యాయం క్రింద సమర్థ ప్రాధికారిని గూర్చిన నిర్దేశాలుగా అన్వయించు మార్పులతో సహా) ఆవశ్యకమగు మార్పులకు లోబడి పర్మిటును రద్దుచేయుటకు లేక నిలిపివేయుటకు వర్తించును. పర్మిటును రద్దుచేయుట లేక నిలిపి వేయుట.

21. కేంద్ర ప్రభుత్వం, ప్రజాహితము దృష్ట్యా, ఏదేని వర్గపు లేక వర్గముల నియోజకులను ఈ అధ్యాయం క్రింద పర్మిటు పొందవలసిన అవసరం నుండి మినహాయించుట ఆవశ్యకమని లేక ఉపయుక్తమని అభిప్రాయపడినచో, మినహాయించుటకు అధికారము.

అది, అధిసూచన ద్వారాను ఆ అధిసూచనలో నిర్దిష్టపరచు షరతులు ఏవైన ఉన్నచో, వాటికి లోబడియు వారిని అట్లు మినహాయించవచ్చును.

## అధ్యాయము 5

## వలస-అనుమతి

వలస-అనుమతి కొరకు పాటించ వలసినవి.

22. (1) భారతదేశపు పౌరుడెవరైనను, ఈ అధ్యాయం క్రింద వలసదారుల సంరక్షకుని నుండి విహితరీతిలో మరియు ప్రరూపంలో వలసపోవుటకు ప్రాధికారమును (అట్టి ప్రాధికారం ఇందు ఇటు పిమ్మట వలస-అనుమతి అని పేర్కొనబడును) పొందిననే తప్ప, వలసపోరాదు.

(2) వలస-అనుమతి కొరకు పెట్టుకొను దరఖాస్తు విహిత ప్రరూపంలో ఉండవలెను; విహితపరచిన వివరాలు అందు ఉండవలెను మరియు సంబంధిత వలసదారు, వలసదారుల సంరక్షకునికి దరఖాస్తు పెట్టుకొనవలెను:

అయితే, అట్టి దరఖాస్తును వలసదారు ఎవరేని భర్తీ ఏజెంటు ద్వారా భర్తీ అయినచో, అట్టి భర్తీ ఏజెంటు ద్వారా లేక సంబంధిత నియోజకుని ద్వారా పెట్టుకొనవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదం (3) క్రింది ప్రతి దరఖాస్తుకు ఈ క్రింది వాటిని జతపరచవలెను, అవేవనగా-

(ఏ) ఏ ఉద్యోగం చేపట్టడానికి దరఖాస్తుదారు వలసపోదలచినాడో, ఆ ఉద్యోగానికి సంబంధించిన కరారు యొక్క (విహితరీతిలో సత్యాపనచేసి మరియు ప్రమాణీకరించిన) యదార్థమైన నకలు మరియు అట్టి కరారులో అన్ని లేక ఏవేని విహితమైన విషయాల కొరకు నిబంధన లేనియెడల, అట్టి విషయాలకు సంబంధించిన వివరాలను పొందుపరచుచు (విహితరీతిలో సత్యాపనచేసి ప్రమాణీకరించిన) కథనము;

(బీ) దరఖాస్తుదారును భారతదేశానికి వాపసు పంపు అవసరం ఏర్పడు సందర్భంలో ఆ వ్యయమును భరించడానికి ప్రతిభూతి రూపమైన ఏర్పాటును గూర్చి (విహితరీతిగా సత్యాపనచేసి ప్రమాణీకరించిన) కథనం;

(సీ) విహిత ఫీజు చెల్లింపునకు సాక్ష్యమగు రసీదు;

(డీ) విహితపరచినట్టి ఇతర సంబద్ధ దస్తావేజులు లేక వాటి నకళ్లు.

(4) వలసదారుల సంరక్షకుడు, దరఖాస్తులోను, దరఖాస్తుతోపాటు సమర్పించిన ఇతర దస్తావేజులలోను పేర్కొన్న వివరాలు నిర్దుష్టమైనవని తృప్తి చెందిన పిమ్మట, దరఖాస్తుదారు వలసపోవుటకు విహితరీతిలోను ఆ ప్రరూపంలోను ప్రాధికారమొసగవలెను, లేదా దరఖాస్తుదారుకు లేక సందర్భానుసారంగా, ఎవరి ద్వారా దరఖాస్తులు పెట్టుకొనబడినవో ఆ భర్తీ ఏజెంటుకు లేక నియోజకునికి లోపాలను గురించి వ్రాతమూలకంగా తెలియజేసి ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచునట్టి సమయం లోపల అట్టి లోపాలను పూరించవలసినదిగా అతనిని కోరవలెను లేదా దరఖాస్తును త్రోసివేయవలెను.

(5) ఈ చట్టములోని ఇతర నిబంధనలకు లోబడి, వలసదారుల సంరక్షకుడు, ఈ పరిచ్ఛేదం క్రింద వలస-అనుమతి కొరకై పెట్టుకొనిన దరఖాస్తును ఈ క్రింది ఏదేని ఒకటి లేదా అంతకెక్కువ ఆధారాలపై త్రోసివేయ వచ్చును. ఇతర ఏ ఆధారంపైగాని త్రోసివేయరాదు, అవేవనగా:-

(ఏ) దరఖాస్తుదారు చేపట్టదలచిన ఉద్యోగపు నిబంధనలు, షరతులు నిషేధాత్మకంగా లేక శోషణకు గురిచేయునవిగా ఉన్నవి;

(బీ) దరఖాస్తుదారు చేపట్టదలచిన ఉద్యోగం, భారతదేశపు శాసనాల ననుసరించి న్యాయసమ్మతంకాని స్వభావం కలదిగా లేక భారతదేశపు పబ్లిక్ విధానానికి (పాలసీకి) విరుద్ధంగా లేక మానవ గౌరవమును, సభ్యతను అతిక్రమించునదిగా ఉన్నది;

(సీ) దరఖాస్తుదారు నికృష్టమైన పనిచేయు లేక నివసించు పరిస్థితుల్లో పనిచేయవలసియుండును లేక నివసించవలసియుండును;

(డీ) దరఖాస్తుదారు ఉద్యోగం చేపట్టదలచిన దేశంలో లేక స్థలంలో నెలకొనియున్న పరిస్థితుల దృష్ట్యా లేక ఎవరి క్రింద దరఖాస్తుదారు ఉద్యోగం చేపట్ట దలచునో ఆ నియోజకుని పూర్వపు నడతను లేక ఏవేని ఇతర సంబద్ధ పరిస్థితుల దృష్ట్యా వలసపోవుట దరఖాస్తుదారు హితమునకు మంచిదికాదు;

(ఈ) దరఖాస్తుదారును భారతదేశానికి వాపసు పంపివేయు అవసరం ఏర్పడు సందర్భంలో వ్యయమును భరించడానికి ఎట్టి నిబంధనగాని, ఏర్పాటు గాని చేయలేదు లేక ఈ విషయంలో చేసిన నిబంధనలు లేక ఏర్పాట్లు, అందుకు సరిపోవు నవిగా లేవు.

(6) వలస-అనుమతి కొరకై పెట్టుకొనిన దరఖాస్తును త్రోసివేయు ప్రతియొక ఉత్తరువులో, ఆ ఉత్తరువు చేయుటకుగల ఆధారమును లేక ఆధారము లను మరియు అట్టి ఆధారము లేక ఆధారములకు ఆస్కారమైన సంగతులను లేక పరిస్థితులను స్పష్టంగా తెలుపవలెను.

## అధ్యాయము 6

## అపీళ్లు

23. (1) ఈ క్రింది ఉత్తరువుల వలన వ్యథితుడైన ఎవరేని వ్యక్తి అట్టి అపీళ్ల ఉత్తరువుపై విహితపరచునట్టి కాలావధిలోపల కేంద్ర ప్రభుత్వమునకు అపీలు చేసుకొనవచ్చును:-

(ఏ) రిజిస్ట్రి కొరకైన అతని దరఖాస్తును త్రోసివేయుచు లేక అతనిని ఏదేని ప్రతిభూతిని సమకూర్చవలసినదిగా లేక అతనికి జారీచేసిన ధ్రువపత్రంలో నిర్దిష్టపరచిన (విహిత నిబంధన లేక షరతు కాకుండా) ఏదేని ఇతర నిబంధనను లేక షరతును పాటించవలెనని అతనిని కోరుచు లేక అతనికి జారీచేసిన ధ్రువపత్రమును నిలిపివేయుచు లేక రద్దుచేయుచు లేక నవీకరణను నిరాకరించుచూ రిజిస్ట్రి ప్రాధికారి చేసిన ఉత్తరువు; లేక

(బీ) పర్మిటు (అనుజ్ఞాపత్రం) కొరకై పెట్టుకొనిన దరఖాస్తును త్రోసివేయుచు లేక అతనికి జారీచేసిన పర్మిటు (అనుజ్ఞాపత్రం) నిర్దిష్టపరచిన (విహిత నిబంధన లేక షరతు కాకుండ) ఏదేని ఇతర నిబంధనలను లేక షరతులను పాటించవలెనని అతనిని కోరుచూ లేక అతనికి జారీచేసిన పర్మిటును నిలిపివేయుచు లేక రద్దు చేయుచు లేక దాని శాసనమాన్యతా (చెల్లుబాటు కలిగియుండెడి) కాలావధిని పొడిగించుటకు నిరాకరించుచు సమర్థ ప్రాధికారి చేసిన ఉత్తరువు; లేక

(సీ) వలస-అనుమతి కొరకై పెట్టుకొనిన అతని దరఖాస్తును త్రోసివేయుచు వలసదారుల సంరక్షకుడు చేసిన ఉత్తరువు; లేక

(డీ) ఈ చట్టము క్రింద ఏదైన ప్రతిభూతిని, అదనపు ప్రతిభూతిని లేక క్రొత్త ప్రతిభూతిని సమకూర్చవలసినదని అతనిని కోరుచు లేక అతడు సమకూర్చిన ప్రతిభూతి, అదనపు ప్రతిభూతి లేక క్రొత్త ప్రతిభూతిని (ఏ సంధర్భంలోనైనను పూర్ణత: గాని భాగత: గాని) సమపహరణ చేయుచు లేక వాపసు చేయుటకైన అతని క్లెయిమును త్రోసివేయుచూ రిజిస్ట్రి ప్రాధికారి లేక సమర్థ ప్రాధికారి లేక వలసదారుల సంరక్షకుడు లేక విహిత ప్రాధికారి చేసిన ఉత్తరువు.

(2) ఎట్టి అపీలుగాని దానికొరకై విహితపరచిన కాలావధి ముగిసిన తరువాత చేయబడినచో స్వీకరించరాదు:

అయితే, ఏదైన అపీలును, విహిత కాలావధిలోపల చేయకపోవుటకు తనకు చాలినంత కారణమున్నదని అపీలుదారు కేంద్ర ప్రభుత్వమును తృప్తిపరచుచో, ఆ కాలావధి ముగిసిన పిమ్మట ఆ అపీలును స్వీకరించవచ్చును.

1963 లోని 36. (3) అపీలుకొరకు విహితపరచిన కాలావధిన, కాలపరిమితి చట్టము, 1963 క్రింద కాలపరిమితి అవధుల సంగణనకు సంబంధించి ఆ చట్టములోగల నిబంధనల ననుసరించి సంగణన చేయవలెను.

(4) ఈ పరిచ్ఛేదం క్రింది ప్రతియుక్త అపీలును విహితపరచినట్టి ప్రరూపంలో చేయవలెను; ఏ ఉత్తరువుపై అపీలు చేయబడినదో ఆ ఉత్తరువు నకలును మరియు విహితపరచునట్టి ఫీజును దానికి జతపరచవలెను.

(5) ఒక అపీలును పరిష్కరించుట కొరకైన ప్రక్రియ (ఏ ప్రాధికారి ఇచ్చిన ఉత్తరువుపై అపీలు చేయబడినదో ఆ ప్రాధికారి ఇంకను పర్యాలోచించుటకై ఆ విషయమును ఆ ప్రాధికారికి పంపుటతో సహా) విహితపరచినట్లు ఉండవలెను:

అయితే, అపీలును పరిష్కరించుటకు పూర్వము, అపీలుదారు తన కేసును గురించి విన్నవించుకొనుటకై అతనికి యుక్తమైన అవకాశము నొసగవలెను.

(6) ఏ ఉత్తరువుపై అపీలు చేయబడినదో, ఆ ఉత్తరువును, ఖాయపరచుచు, మార్పుచేయుచు లేక విపర్యస్తము చేయుచు, ఈ పరిచ్ఛేదం క్రింద అపీలుపై చేయబడు ప్రతి ఉత్తరువు అంతిమమైయుండును.

## అధ్యాయము 7

## అపరాధములు, శాస్తులు

అపరాధములు, శాస్తులు. 24. (1) (ఏ) ఈ చట్టపు నిబంధనల కనుగుణంగా తప్ప, వలసపోవు; లేక

(బీ) 10వ పరిచ్ఛేదపు నిబంధనలను లేక 16వ పరిచ్ఛేదపు నిబంధనలను ఉల్లంఘించు; లేక

(సీ) ఉద్దేశపూర్వకంగా ఏదేని తప్పుడు సమాచారమునందజేయుట లేక ఏదేని ముఖ్యమైన సమాచారమును దాచియుంచుట ద్వారా ఈ చట్టము క్రింద ధ్రువపత్రమును లేక పర్మిటును (అనుజ్ఞాపత్రం) లేక వలస-అనుమతిని పొందు; లేక

(డీ) శాసనసమ్మతమైన ప్రాధికారం లేకుండ ఏదేని ధ్రువపత్రంలో లేక పర్మిటులో లేక ఏదేని దస్తావేజులో లేక పేటివ్రాతలో ఈ చట్టము క్రింద జారీచేసిన లేక ఇచ్చిన వలస-అనుమతిలో ఏదైన మార్పుచేయు లేక చేయించు; లేక

(ఈ) ఈ చట్టము క్రింద వలసదారుల సంరక్షకుని ఏదేని ఉత్తరువును పాటించకుండు లేక దానిని ఉపేక్షించు; లేక

(యఫ్) ఈ చట్టము క్రింది విహిత పరిమితులకు మించి వలసదారు నుండి ఏవేని చార్జీలను వసూలుచేయు; లేక

(జీ) ఎవరేని వలసదారును దగాచేయు-

వారెవరైననూ రెండు సంవత్సరాలదాక ఉండగల కాలావధికి కారావాసంతోనూ రెండు వేల రూపాయలదాకా ఉండగల జుర్మానాతోనూ శిక్షింపదగియుందురు:

అయితే, తద్విరుద్ధంగా న్యాయస్థానపు తీర్పులో పేర్కొనవలసిన ఏవేని ప్రత్యేకమైన లేక చాలినన్ని కారణాలులేని సందర్భంలో, అట్టి కారావాసం ఆరు మాసాలకంటె తక్కువ ఉండరాదు, అట్టి జుర్మానా వేయి రూపాయల కంటె తక్కువ ఉండరాదు.

(2) ఉపపరిచ్ఛేదం (1) క్రింది ఏదేని అపరాధమును చేయ ప్రయత్నించు వారెవరైననూ అట్టి అపరాధమునకై ఆ ఉపపరిచ్ఛేదం క్రింద నిబంధించిన శిక్షతో శిక్షింపదగియుందురు.

(3) ఏ నిబంధన లేక షరతుకు లోబరచి ఈ చట్టము క్రింద ఏదేని వలస-అనుమతి ఈయబడినదో అట్టి ఏదేని నిబంధనను లేక షరతును ఉల్లంఘించు వారెవరైననూ, అట్టి ఉల్లంఘనకు ఈ చట్టములో వేరొకచోట ఇతర శిక్షకై నిబంధన ఏదియు లేనిచో ఒక సంవత్సరందాక ఉండగల కాలావధికి కారావాసంతో గాని రెండువేల రూపాయలదాక ఉండగల జుర్మానాతోగాని లేక ఈ రెండింటితోగాని శిక్షింపదగియుందురు.

(4) ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదైన అపరాధమును దుష్ప్రేరణ చేయు వారెవరైనను, ఆ దుష్ప్రేరణ పరిణామంగా దుష్ప్రేరిత కార్యం చేయబడినచో, అట్టి అపరాధమునకు నిబంధనానుసారంగల శిక్షతో శిక్షింపదగియుందురు.

(5) ఈ చట్టపు ఏదేని నిబంధన క్రింది అపరాధమున్నకై దోషస్థాపన జరిగియుండి, మరల అదే నిబంధన క్రింది అపరాధమునకై దోషస్థాపితులైన

వారెవర్మైనను, రెండవ మరియు ఆ తరువాతి ప్రతి అపరాధమునక్కై, ఆ అపరాధము నకు నిబంధనానుసారంగల శిక్షకు రెట్టింపు శిక్షతో శిక్షింపదగియుందురు.

కంపెనీలచే అపరాధములు.

25. (1) ఈ చట్టము క్రింది అపరాధమును కంపెనీ చేసినయెడల, ఆ అపరాధంచేసిన సమయమున ఆ కంపెనీ వ్యాపార నిర్వహణ భారమునువహించి, దానిక్కై ఉత్తరదాయియ్యేయుండిన ప్రతి వ్యక్తియు, మరియు ఆ కంపెనీయు, ఆ అపరాధం చేసినట్లు భావించబడవలెను. మరియు ఆ ప్రకారమే చర్యతీసికొని శిక్షించబడుటకు లోన్కైయుండును:

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ అపరాధం జరిగినదని గాని అట్టి అపరాధ నివారణక్కై తాను తగు జాగ్రత్తను పూర్తిగా తీసికొనుట జరిగినదని గాని రుజువుచేసినచో, ఈ ఉపపరిచ్ఛేదంలో నున్నదేదియు అతనిని ఏ శిక్షకును పాత్రునిచేయదు.

(2) ఉపపరిచ్ఛేదం (1)లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధం ఒక కంపెనీ చేసియుండి ఆ అపరాధం కంపెనీయొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో చేయుట జరిగినదని లేక అతని నిర్లక్ష్యంవల్ల జరిగినదని రుజువైనయెడల, ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధం చేసినట్లు భావించబడ వలెను మరియు ఆ ప్రకారమే చర్యతీసికొని శిక్షించబడుటకు లోన్కైయుండును.

<u>విశదీకరణ</u>:– ఈ పరిచ్ఛేదం నిమిత్తం,

(ఏ) 'కంపెనీ' అనగా ఏదేని నిగమనికాయం అని అర్థం. ఈ పదపరిధి యందు ఫర్ము లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బీ) ఫర్ముకు సంబంధించి 'డైరెక్టరు' అనగా ఫర్ములోని భాగస్వామి అని అర్థం.

అపరాధములు సంజ్ఞేయముల్కై యుండుట.

1974 లోని 2.

26. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము క్రింది అన్ని అపరాధాలు సంజ్ఞేయముల్కైయుండును.

కేంద్ర ప్రభుత్వపు పూర్వ మంజూరీ యొక్క ఆవశ్యకత.

27. ఈ చట్టము క్రింది ఏ అపరాధానికి సంబంధించియ్యైనను, కేంద్ర ప్రభుత్వం యొక్క లేక ఈ విషయంలో వ్రాతమూలకమ్మైన ఉత్తరువు ద్వారా ఆ ప్రభుత్వం ప్రాధికారమొసగునట్టి అధికారి లేక ప్రాధికారి యొక్క పూర్వ మంజూరీ లేకుండ, ఏ వ్యక్తిప్పైనను అభియోగమేదియు తేరాదు:

అయితే, ఏదేని అపరాధం ఎవరేని వలసదారుకు లేక వలసపోవుటకు ఉద్దేశించుచున్న వ్యక్తికి సంబంధించి చేయబడి అట్టి వలసదారు లేక వలసపోవుటకు ఉద్దేశించుచున్న వ్యక్తి లేక అట్టి వలసదారు తరఫున లేక వలసపోవుటకు ఉద్దేశించు చున్న వ్యక్తి తరఫున అతని తండ్రి, తల్లి, భర్త, భార్య, కొడుకు, కూతురు, సోదరుడు, సోదరి లేక సంరక్షకుడు లేక అట్టి వలసదారుడు లేక వలసపోవుటకు ఉద్దేశించుచున్న వ్యక్తి ఒక అవిభక్త హిందూ కుటుంబంలోని సభ్యుడయినచో, ఆ కుటుంబ కర్త ఫిర్యాదు ఫైలుచేసినపుడు, ఎట్టి మంజూరు అక్కరలేదు.

28. ఈ చట్టము క్రింది అపరాధమునకు శిక్ష విధించినందువలన అట్టి ఉల్లంఘనకు సంబంధించి, ఈ చట్టము క్రింద తీసుకొనిన లేక తీసుకొనగల ఏదేని ఇతర చర్యకు భంగం కలుగదు. శిక్షవలన ఏదేని ఇతర చర్యకు భంగం కలుగకుండుట.

## అధ్యాయము 8

## వివిధ విషయములు

29. భారతదేశం నుండి వెళ్ళుటకు ఉద్దేశించుచున్న వ్యక్తి వలసదారేనా కాదా అను ప్రశ్న వలసదారుల సంరక్షకుని సమక్షమున ఉత్పన్నమైనయెడల, వలసదారుల సంరక్షకుడు విహితరీతిలో పరిశీలన జరిపి, అట్టి సాక్ష్యమును, మరియు ఇతర సంబద్ధ సాక్ష్యమును పర్యాలోచించి ఈ ప్రశ్నపై నిర్ణయము నొసగవలెను మరియు విహితరీతిలో అట్టి వ్యక్తికి ఆ నిర్ణయమును తెలియజేయవలెను. ఎవరేని వ్యక్తి వలసదారేనా కాదా అనునది నిర్ధారణ చేయుట.

30. (1) కేంద్ర ప్రభుత్వం, భారతదేశపు సార్వభౌమతను మరియు అఖండతను, భారతదేశ భద్రతను ఏదేని విదేశంలో భారతదేశానికి గల స్నేహ సంబంధాలనుబట్టి లేక జనసామాన్యం యొక్క హితముల దృష్ట్యా ఏదేని దేశానికి వలస పోవుటను నిషేధించుటకు చాలినన్ని ఆధారాలున్నవని విశ్వసించుటకు తమకు కారణమున్నయెడల, అధిసూచన ద్వారా, ఆ దేశానికి వలసపోవుటను నిషేధించ వచ్చును. జనసామాన్యం యొక్క హితము మొదలైన వాటి దృష్ట్యా ఏదేని దేశానికి వలస పోవుటను నిషేధించు అధికారము.

(2) ఉపపరిచ్ఛేదం (1) క్రింద జారీ అయిన అధిసూచన ఆరుమాసాలకు మించకుండా ఆ అధిసూచనలో నిర్దిష్టపరచబడు కాలావధిపాటు అమలు కలిగియుండును:

అయితే, కేంద్ర ప్రభుత్వం ఉపపరిచ్ఛేదం (1)లో పేర్కొనిన ఆధారాలు ఇంకను కొనసాగుచున్నవని విశ్వసించుటకు తమకు కారణమున్నచో, ఆయా సమయములందు, అధిసూచన ద్వారా, తడవకు ఆరుమాసాలకు మించకుండ ఆ అధిసూచనలో నిర్దిష్టపరచు అదనపు కాలావధిపాటు ఆ దేశానికి వలసపోవుటను నిషేధించవచ్చును.

31. (1) కేంద్ర ప్రభుత్వం— ఒక దేశంలో మహామారి, సివిలు కల్లోలాలు మొదలైనవి చెలరేగినందున వలసపోవుటను నిషేధించు అధికారము.

(ఏ) వలసపోవుటకు ఉద్దేశించుచున్న వారిని ఏదేని దేశానికి వలసపోవుటకు అనుమతించినచో వారు అక్కడికి చేరిన మీదట—

(i) అట్టి దేశంలో ఏదైన వ్యాధి ప్రబలుట లేక పరిసర వాతావరణం తీవ్రంగా కలుషితమగుట వలన;

(ii) సంఘర్షణలు లేక అంతర్యుద్ధం లేక సివిలు (పౌర) అశాంతి లేక రాజకీయ కల్లోలాలు చెలరేగుట వలన

తీవ్రంగా ప్రాణాపాయానికి గురిఅయ్యే ప్రమాదం ఉందని;

(బీ) భారతదేశానికి ఆ దేశంతో దౌత్య సంబంధాలులేని కారణంగా, వలసదారులు విభేదాలకు దుర్వ్యవహారమునకు మరియు శోషణలకు గురికాకుండ రక్షించుట సాధ్యంకాదని — విశ్వసించుటకు తమకు కారణమున్నయెడల, అది, అధిసూచన ద్వారా ఆ దేశానికి వలసపోవుటను నిషేధించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదం (1) క్రింద జారీ అయిన అధిసూచన, ఆరుమాసాలకు మించకుండ ఆ అధిసూచనలో నిర్దిష్టపరచబడు కాలావధిపాటు అమలు కలిగి యుండును:

అయితే, కేంద్ర ప్రభుత్వం, ఉపపరిచ్ఛేదం (1)లో పేర్కొనిన ఏదేని ఆధారం ఇంకను కొనసాగుచున్నదని, విశ్వసించుటకు తమకు కారణమున్నచో, ఆయా సమయాలందు అధిసూచన ద్వారా, తడవకు ఆరుమాసాలకు మించకుండ ఆ అధిసూచనలో నిర్దిష్టపరచు అదనపు కాలావధిపాటు ఆ దేశానికి వలసపోవుటను నిషేధించవచ్చును.

ఏదేని తరగతి లేక వర్గపు వ్యక్తులు వలస పోవుటను నిషేధించు అధికారము.

32. (1) కేంద్ర ప్రభుత్వం, జనసామాన్యం యొక్క హితము దృష్ట్యా ఏదేని తరగతి లేక వర్గపు వ్యక్తుల వయస్సు, లింగం లేక ఇతర సంబద్ధ సంగతులనుబట్టి, వారు ఏదైన దేశానికి వలసపోవుటను నిషేధించవలెనని భావించునెడల, అది, అధిసూచన ద్వారా, అధిసూచనలో నిర్దిష్టపరచునట్టి తరగతి లేక వర్గపు వ్యక్తులు అట్టి దేశానికి వలసపోవుటను నిషేధించవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదం (1) క్రింద జారీ అయిన అధిసూచన, ఆరుమాసాలకు మించకుండ ఆ అధిసూచనలో నిర్దిష్టపరచునట్టి కాలావధిపాటు అమలుకలిగి యుండును:

అయితే, కేంద్ర ప్రభుత్వం, ఉపపరిచ్ఛేదం (1)లో పేర్కొనిన ఆధారాలలో ఏదైనను ఇంకను కొనసాగుచున్నదని విశ్వసించుటకు తమకు కారణమున్నచో, ఆయా సమయాలందు అధిసూచన ద్వారా తడవకు ఆరు మాసాలకు మించకుండ ఆ అధిసూచనలో నిర్దిష్టపరచు అదనపు కాలావధిపాటు అట్టి తరగతి లేక వర్గపు వ్యక్తులు ఆ దేశానికి వలసపోవుటను నిషేధించవచ్చును.

ప్రతిభూతిని గూర్చిన నిబంధన.

33. (1) ఈ చట్టము క్రింద ఈయవలసిన ఏదేని ప్రతిభూతి లేక చేయవలసిన ఇతర ఆర్థిక ఏర్పాటు, అది ఏ ప్రయోజనం కొరకు చేయవలెనని కోరబడినదో ఆ ప్రయోజనం దృష్ట్యా యుక్తమైనదిగా ఉండవలెను.

(2) విహిత ప్రాధికారి, ఏదేని ప్రయోజనం కొరకై ఏదేని ప్రతిభూతిని సమకూర్చిన వ్యక్తికి విహితరీతిలో నోటీసు ఇచ్చి ఆ కేసును గూర్చి విన్నవించుకొనుటకు అతనికి ఒక అవకాశము నొసగి వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచునట్టి ప్రయోజనం కొరకు మరియు అట్టి రీతిలో వినియోగించడం కొరకు ఆ ప్రతిభూతిని పూర్తిగాగాని అందలి ఏదేని భాగమును గాని సమపహరణ చేయవచ్చునని ఆదేశించవచ్చును.

(3) ఎవరేని వ్యక్తి ఏదేని ప్రయోజనం కొరకై ఈ చట్టము క్రింద సమకూర్చిన ప్రతిభూతి ఏ కారణం వల్లనైనను చాలనిదని లేక ఏ కారణం వల్లనైనను లభ్యం కాకుండపోయినదని విహిత ప్రాధికారికి తోచినయెడల, ఆ కేసును గూర్చి విన్నవించుకొనుటకు ఆ వ్యక్తికి ఒక అవకాశమునొసగి విహిత ప్రాధికారి వ్రాతమూలకమైన ఉత్తరువు ద్వారా, ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచునట్టి అదనపు ప్రతిభూతిని లేక సందర్భానుసారంగా అట్టి క్రొత్త ప్రతిభూతిని సమకూర్చవలసినదిగా అతనిని కోరవచ్చును.

34. ఈ చట్టము క్రింద సమకూర్చిన ఏదేని ప్రతిభూతి ఏ ప్రయోజనం కొరకు సమకూర్చబడిందో ఆ ప్రయోజనానికి అది ఇక అవసరం లేనపుడు, దానిని వాపసు చేయవలెను లేక సందర్భానుసారంగా, నిర్మూక్తం చేయవలెను; ఈ చట్టము క్రింద సమకూర్చిన ఏదేని ప్రతిభూతిని, విహితపరచబడునట్టి ఇతర పరిస్థితులలోను మరియు అట్టి రీతిగాను నిర్మూక్తం చేయవచ్చును లేక వాపసు చేయవచ్చును. ప్రతిభూతిని వాపసుచేయుట.

35. వ్యక్తులను, జలయానములను లేక వాయుయానములను లేక ఏదేని ఇతర ప్రయాణ సాధనమును సోదాచేయుటకు మరియు నిరోధించుటకు లేక ఏద్కైన దస్తావేజునుగాని వస్తువునుగాని అభిగ్రహించుటకు లేక ఎవరేని వ్యక్తిని అరెస్టు చేయుటకు సంబంధించి, లేక అన్యథా కస్టమ్సు చట్టము, 1962 క్రింద ఏదేని అపరాధమును నిరోధించు లేక అమూకేతీయు నిమిత్తం, లేక ఆ చట్టము క్రింది ఏదేని అపరాధం చేసినాడని అనుమానించబడిన వ్యక్తిని పట్టుకొనుటకు కస్టమ్సు అధికారులకు ఆ చట్టము ద్వారా తత్సమయమున ఒసగబడిన అన్ని అధికారాలను, ఈ చట్టము క్రింద ఏదేని అపరాధాన్ని నిరోధించు లేక అమూకేతీయు నిమిత్తం లేక ఈ చట్టము క్రింద ఏదేని అపరాధం చేసినాడని అనుమానించబడిన వ్యక్తిని పట్టుకొనుటకు,- వ్యక్తులను, ప్రయాణ సాధనాలు మొదలైనవాటిని సోదాచేయుటకు అభిగ్రహించుటకు, మరియు నిరోధించుటకు అధికారము. 1962లో 52.

(ఏ) అట్టి ఎవరేని కస్టమ్సు అధికారి; లేక

(బీ) వలసదారుల మహా సంరక్షకుడు లేక వలసదారుల సంరక్షకుడు; లేక

(సీ) వలస తనికీస్థలం (చెక్‌పోస్టు) బాధ్యతగల అధికారి;

వినియోగించవచ్చును.

36. (1) ప్రతియొక భర్తీ ఏజెంటు విహితపరచబడునట్టి రిజిస్టర్లను, ఇతర రికార్డులను నిర్వహించవలెను మరియు విహితపరచబడునట్టి నియతకాలిక లేక ఇతర వివరణులను విహిత ప్రాధికారులకు సమర్పించవలెను. వివరణులు మరియు రిజిస్టర్లు.

(2) వలసదారుల మహా సంరక్షకుడు, రిజిస్ట్రీ ప్రాధికారి, సమర్థ ప్రాధికారి లేక వలసదారుల సంరక్షకుడు ఉత్తరువు ద్వారా, భర్తీ ఏజెంటు నుండి ఏదేని ఇతర వివరణినిగాని సమాచారమునుగాని తెప్పించుకొనవచ్చును.

(3) వలసదారుల మహా సంరక్షకుడుగాని, రిజిస్ట్రీ ప్రాధికారిగాని సమర్థ ప్రాధికారిగాని, లేక వలసదారుల సంరక్షకుడుగాని వలస తనికీస్థలం (చెక్‌పోస్టు) బాధ్యతగల అధికారిగాని, ఉపపరిచ్ఛేదం (1) క్రింద భర్తీ ఏజెంటు నిర్వహించెడి ఏదేని రిజిస్టరును లేక ఇతర రికార్డును తనిఖీ చేయవచ్చును, అట్టి తనిఖీ నిమిత్తం యుక్తమైన ఏవేళలో గాని ఎవరేని భర్తీ ఏజెంటు యొక్క కార్యకలాపాలు జరుగు ఆవరణలో ప్రవేశించవచ్చును.

37. (1) వలసదారుల మహా సంరక్షకుడు, రిజిస్ట్రీ ప్రాధికారి, సమర్థ ప్రాధికారి మరియు ప్రతియొక వలసదారుల సంరక్షకుడు, ఈ చట్టము క్రింద తమ కృత్యములు నిర్వహించు నిమిత్తం, ఈ క్రింది విషయాలకు సంబంధించి, దావాను విచారించునపుడు, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద ఒక న్యాయ స్థానంలో నిహితమైన అధికారములనే కలిగియుందురు; అవేవనగా:- ప్రాధికారులు అధికారులు న్యాయస్థానానికి గల కొన్ని అధికారాలను కలిగియుండుట. 1908 లోని 5.

(ఏ) సాక్షులను సమనుచేసి వారు హాజరగునట్లుజేయుట;

(బీ) ఏదేని దస్తావేజును ప్రకటీకరించవలెనని, దాఖలు చేయవలెనని కోరుట;

(సీ) ఏదేని న్యాయస్థానము లేక కార్యాలయము నుండి ఏదేని పబ్లికు రికార్డునుగాని దాని నకలునుగాని తెప్పించుకొనుట;

(డీ) అఫిడవిట్లపై సాక్ష్యమును స్వీకరించుట; మరియు

(ఈ) సాక్షులను లేక దస్తావేజులను పరీక్షించు నిమిత్తం కమిషను జారీచేయుట.

(2) వలసదారుల మహా సంరక్షకుని, లేక రిజిస్ట్రి ప్రాధికారి లేక సమర్థ ప్రాధికారి లేక వలసదారుల సంరక్షకుని సమక్షమున జరుగు ప్రతియొక చర్య, భారత శిక్షాస్మృతిలోని 193వ మరియు 228వ పరిచ్ఛేదముల భావంలో, న్యాయిక చర్య అగును. వలసదారుల మహా సంరక్షకుణ్ని, రిజిస్ట్రి ప్రాధికారిని, సమర్థ ప్రాధికారిని, మరియు ప్రతియొక వలసదారుల సంరక్షకుణ్ని, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 లోని 195వ పరిచ్ఛేదం మరియు అధ్యాయము 26 నిమిత్తం, ఒక సివిలు న్యాయస్థానంగా భావించవలెను. (1974 లోని 2.)

ఆదేశముల నిచ్చుటకు అధికారము.

38. కేంద్ర ప్రభుత్వం, ఈ చట్టమునందలి ఏదేని నిబంధనను అమలు పరచుటను గురించి వలసదారుల మహా సంరక్షకునికి, రిజిస్ట్రి ప్రాధికారికి, సమర్థ ప్రాధికారికి, లేక ఎవరేని వలసదారుల సంరక్షకునికి, ఆదేశాలు ఈయవచ్చును.

ఇతర శాసనముల ప్రభావము.

39. (1) ఈ చట్టము మినహా ఏద్నైన ఇతర అనుశాసనంలోగాని ఈ చట్టము మినహా ఏదేని ఇతర అనుశాసనమునుబట్టి ప్రభావం కలిగియున్న ఏదేని కరారు లేక ఇతర పత్రంలోగాని ఈ చట్టము యొక్క లేక ఈ చట్టము క్రింద చేసిన ఏదేని నియమం యొక్క నిబంధనలకు అననుగుణంగా ఏమియున్నప్పటికిని ఆ నిబంధనలే ప్రభావం కలిగియుండును.

(2) ఉపపరిచ్ఛేదం (1)లో నిబంధింపబడినట్లు తప్ప, ఈ చట్టము నందలి నిబంధనలు, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనమునకు అదనముగా ఉండునే గాని దానికి భంగం కలిగించునవిగా ఉండవు.

ప్రత్యాయోజనము.

40. కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా—

(ఏ) ఈ చట్టము క్రింద తాను వినియోగించదగు లేక నిర్వర్తించదగు, లేక

(బీ) ఈ చట్టము క్రింద రిజిస్ట్రి ప్రాధికారి, సమర్థ ప్రాధికారి, లేక వలసదారుల సంరక్షకుడు వినియోగించదగు లేక నిర్వర్తించదగు—

ఏదేని అధికారమును లేక కృత్యమును, ఆ అధిసూచనలో అది నిర్దిష్టపరమునట్టి విషయాలకు సంబంధించి మరియు అట్టి షరతులేవైన ఉన్నచో వాటికి లోబడి, అధిసూచన ద్వారా నిర్దిష్టపరచబడునట్టి, —

(i) కేంద్ర ప్రభుత్వమునకు అధీనస్థుడైన అధికారి లేక ప్రాధికారి, లేక

(ii) ఏదేని రాజ్య ప్రభుత్వం లేక అట్టి రాజ్య ప్రభుత్వమునకు అధీనస్థుడైన ఎవరేని అధికారి లేక ప్రాధికారి, లేక

(iii) భారతదేశపు రాజ్య దౌత్యమిషను లేని ఏదేని దేశంలో, అట్టి విదేశీ కాన్సలరు కార్యాలయం,

కూడ వినియోగించవచ్చునని లేక నిర్వర్తించవచ్చునని ఆదేశించవచ్చును.

41. (1) కేంద్ర ప్రభుత్వం, తనకు నిర్దేశింపబడిన మీదటగాని ఇతర విధంగా గాని- మినహాయించుటకు అధికారము.

(ఏ) ఏదేని విదేశంతోగల స్నేహ సంబంధాల దృష్ట్యా; లేక

(బి) వలసదారులు నివసించడానికి, పనిచేయడానికి ప్రామాణికమైన పరిస్థితులను ఏర్పరచుటకు ఎవరేని విదేశీ నియోజకులకు లేక విదేశీ నియోజకుల వర్గానికిగల ఖ్యాతి దృష్ట్యా మరియు వారి ధర్మ పద్ధతులు, మరియు ఉద్యోగ షరతుల దృష్ట్యా; లేక

(సి) ఏదేని పబ్లిక్ వ్యాపారసంస్థ లేక ఆమోదిత వ్యాపార వ్యవస్థ, విదేశాలలోని తన ప్రాజెక్టుల నిర్వహణకై అనుసరించెడి ధర్మ పద్ధతులు, అది ఏర్పరచెడి ఉద్యోగపు షరతుల దృష్ట్యా; లేక

(డి) విదేశంలో నియమితులైన ప్రభుత్వ అధికార్లు తమవెంట ఉండే ఇంటి నౌకర్లకు - అట్టి నౌకర్ల ప్రయాణపు ఖర్చులను ప్రభుత్వమే భరించునెడల సమకూర్చిన సౌకర్యాలు మరియు సేవా షరతుల దృష్ట్యా; మరియు

(ఈ) ఇతర సంబద్ధ విషయాలన్నిటి దృష్ట్యా - పబ్లికు హితమునకై, అట్టి విదేశీ ఉన్నతాధికారిని లేక విదేశీ నియోజకుల వర్గమును పబ్లికు వ్యాపార సంస్థను, ఆమోదిత వ్యాపార వ్యవస్థను లేక ప్రభుత్వాధికార్లను ఈ చట్టములోని అన్ని లేక ఏదేని నిబంధనల అమలు నుండి మినహాయించుట ఆవశ్యకమని మరియు ఉపయుక్తమని అభిప్రాయపడినయెడల, కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా, ఆ అధిసూచనలో నిర్దిష్టపరచబడునట్టి షరతులు ఏవైన వున్నచో, వాటికి లోబడి అట్లు మినహాయించవచ్చును.

<u>విశదీకరణ</u>.- ఈ ఉపపరిచ్ఛేదం నిమిత్తం-

(ఏ) "పబ్లికు వ్యాపార సంస్థ" అనగా-

(i) ప్రభుత్వానికి చెందిన మరియు ప్రభుత్వ నియంత్రణలోనున్న వ్యాపారసంస్థ; లేక

(ii) కంపెనీల చట్టము, 1956 లోని 617వ పరిచ్ఛేదంలో నిర్వచించినట్లు ఒక ప్రభుత్వ కంపెనీ; లేక 1956 లోని 1.

(iii) ఏదేని కేంద్ర ప్రొవిన్షల్ లేక రాజ్య చట్టము ద్వారా లేక దాని క్రింద స్థాపించిన నిగమ నికాయము-

అని అర్థము;

(బీ) "ఆమోదిత వ్యాపార వ్యవస్థ" అనగా కేంద్ర ప్రభుత్వం, అధిసూచన ద్వారా, ఈ పరిచ్ఛేదం నిమిత్తం ఆమోదించునట్టి కంపెనీల చట్టము, 1956 క్రింద నిగమితమైన కంపెనీ లేక భారత భాగస్వామ్య చట్టము, 1932 క్రింద రిజిస్టరైన భాగస్వామ్య ఫర్మ్ లేక సంఘముల రిజిస్ట్రీకరణ చట్టము, 1860 క్రింద లేక ఏదేని రాజ్యంలో సంఘాలకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనం క్రింద రిజిస్టరైన సంఘం లేక ఏదేని కేంద్ర ప్రొవిన్షల్, లేక రాజ్య శాసనం క్రింద రిజిస్టరైన సహకార సంఘమని అర్థము.

1956 లోని 1. 1932 లోని 9 1860 లోని 21.

(2) భారతదేశం మరియు ఏదేని విదేశం లేక ఏవేని విదేశాల మధ్యగల ఏదేని సంధిని, కరారును లేక సాముదాయక నిర్ణయము (కన్వెన్షను)ను అమలు పరచు నిమిత్తం, కేంద్ర ప్రభుత్వం అధిసూచన ద్వారా ఆ అధిసూచనలో నిర్దిష్ట పరచిన ప్రాధికారులు, ఏజెన్సీలు లేక వ్యక్తులు సాధారణంగా గాని అధిసూచనలో నిర్దిష్టపరచబడునట్టి ప్రయోజనాలకైగాని భర్తీచేయుటకు ఆ అధిసూచనలో నిర్దిష్ట పరచబడునట్టి షరతులు ఏవైన ఉన్నచో, అట్టి షరతులకు లోబడి ఈ చట్టము యొక్క అన్ని లేక ఏవేని నిబంధనల అమలు నుండి మినహాయించుట ఆవశ్యకమని అభిప్రాయపడినచో అట్లు మినహాయించవచ్చును.

ఈ చట్టము కొందరు వలసదారులకు వర్తింపకుండుట.

42. ఈ చట్టములో నున్నదేదియు-

(ఏ) భారతదేశ పౌరుడుకానట్టి ఎవరేని వ్యక్తి యొక్క భర్తీకి లేక వలసకు;

1874 లోని 4.

(బీ) విదేశీ భర్తీ చట్టము, 1874 వర్తించు విదేశీ రాజ్యాల సేవకొరకు భారతదేశంలో భర్తీచేయుటను నియంత్రించుటకు-

వర్తించునదిగా భావించరాదు.

నియమాలు చేయు అధికారము.

43. (1) కేంద్ర ప్రభుత్వం అధిసూచన ద్వారా ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటకై నియమాలు చేయవచ్చును.

(2) ప్రత్యేకముగను, పైన చెప్పిన అధికార వ్యాపకతకు భంగం లేకుండను అట్టి నియమాలలో ఈ క్రింది విషయాలన్నింటి కొరకైనను, వాటిలో వేటి కొరకైనను నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఏ) ఈ చట్టము నిమిత్తం నియమింపబడిన అధికారుల, ఉద్యోగుల అధికారాలు, కృత్యములు మరియు వారి సేవా నిబంధనలు, షరతులు;

(బీ) ఈ క్రింది వాటి ప్రరూపం:-

(i) భర్తీ కార్యకలాపమును ప్రారంభించుటకు లేక సాగించుటకు ధ్రువపత్రం; దానిని జారీచేయుటకు లేక నవీకరించుటకు దరఖాస్తు;

(ii) భారతదేశం వెలుపల ఉద్యోగం కొరకు వ్యక్తులను భర్తీ చేయుటకు పర్మిటు; దానిని జారీచేయుటకు దరఖాస్తు;

(iii) వలస-అనుమతి కొరకు దరఖాస్తు;

(iv) కేంద్ర ప్రభుత్వానికి చేయవలసిన అపీలు;

(సీ) వలస-అనుమతి కొరకు ప్రాధికారము ఏ రీతిగా, ఏ ప్రరూపంలో ఈయవచ్చును;

(డీ) ధ్రువపత్రం లేక పర్మిటు లేక వలస-అనుమతి కొరకు పెట్టుకొను దరఖాస్తులో ఉండవలసిన వివరాలు;

(ఈ) ఈ చట్టము క్రింద జరుపవలసిన వేరు వేరు పరిశీలనలు ఏ రీతిగా జరుపవచ్చును;

(యఫ్) ధ్రువపత్రపు లేక పర్మిటు నిబంధనలను మరియు షరతులను తగు రీతిగా నిర్వర్తించునట్లు చేయుటకు లేక ఈ చట్టపు నిబంధనలను పాటించుటకు ప్రతిభూతి మొత్తమును సమకూర్చవలసిన రీతి;

(జీ) ఈ చట్టము నిమిత్తము దస్తావేజులను మరియు దస్తావేజుల నకళ్లను సత్యాపనముచేయు లేక అధిప్రమాణీకరించు రీతి;

(హెచ్) కేంద్ర ప్రభుత్వానికి పెట్టుకొన్న అపీలు ఆకర్ణనలో అనుసరించవలసిన ప్రక్రియ;

(ఐ) ఈ చట్టము క్రింది దరఖాస్తులు మరియు ఇతర విషయాలకు సంబంధించి చెల్లించవలసిన ఫీజులు;

(జే) తాను చేసిన సేవలకు సంబంధించి భర్తీ ఏజెంటు ఎవరేని వలసదారుని నుండి వసూలు చేయదగు చార్జీలు మరియు అట్టి చార్జీల స్కేళ్లు మరియు పరిమితులు;

(కే) ఈ చట్టము క్రింద, ధ్రువపత్రమును లేక పర్మిటును లేక వలస-అనుమతిని ఏ నిబంధనలకు, షరతులకు లోబరచి ఈయవచ్చునో ఆ నిబంధనలు మరియు షరతులు;

(ఎల్) ఈ చట్టము క్రింద జారీచేసిన ధ్రువపత్రం లేక పర్మిటు యొక్క శాసనమాన్యతను కలిగియుండు కాలావధి;

(యమ్) ఈ చట్టము క్రింద పర్మిటు శాసనమాన్యతను కలిగియుండు కాలావధిని పొడిగించుట లేక ప్రతిభూతిని సమపహారణ చేయుటకు లేక ఏదేని అదనపు ప్రతిభూతినిగాని క్రొత్త ప్రతిభూతినిగాని కోరుటకు సమర్థతగల ప్రాధికారి;

(యన్) ఏదేని వలసదారుల ప్రయాణ సాధనంలో ఏదేని ఏర్పాటు చేయవలసిన వసతి సౌకర్యం, వస్తుసామగ్రి, చికిత్సా సామాను, నోర్పర్సు, మరియు సిబ్బంది, ప్రాణరక్షక మరియు పారిశుద్ధ్య ఏర్పాట్లు, మరియు ఇతర

వస్తుసామగ్రి మరియు వలసదారుల క్షేమము, భద్రత మరియు సంరక్షణ ఏర్పాట్లు మరియు నిర్వహించవలసిన రికార్డులు;

(ఓ) విహితపరచవలసిన లేక విహితపరచబడగు ఏదేని ఇతర విషయం.

అధిసూచనలను, నియమాలను పార్లమెంటు సమక్షమున ఉంచవలసి యుండుట.

44. 2వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1) లోని ఖండం (ఓ), 30వ పరిచ్ఛేదం, 31వ పరిచ్ఛేదం లేక 32వ పరిచ్ఛేదం క్రింద జారీ అయిన ప్రతి అధిసూచనను, 43వ పరిచ్ఛేదం క్రింద చేసిన ప్రతి నియమమును, అది జారీ అయిన లేక దానిని చేసిన పిమ్మట వీలైనంత త్వరితంగా పార్లమెంటు అధివేశనములో నున్న సమయమున మొత్తం ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షముననను ఉంచవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనంలో గాని వరుసగావచ్చు రెండు లేక అంతకెక్కువ అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగావచ్చు అధివేశనములకు వెను వెంటనే వచ్చు అధివేశనం ముగియుటకు పూర్వమే ఆ అధిసూచనలోగాని నియమంలో గాని ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ అధిసూచనను లేక నియమమును జారీచేయరాదని లేక చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ అధిసూచన లేక నియమము అట్లు మార్పుచేసిన రూపంలో మాత్రమే ప్రభావం కలిగియుండును లేక సందర్భానుసారంగా ప్రభావరహితమైయుండును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వం ఆ అధిసూచన లేక నియమం క్రింద చేసిన దేని శాసనమాన్యతకైనను భంగం కలిగించదు.

1923 లోని 7. 7వ చట్టపు రద్దు.

45. వలస చట్టము, 1922ను ఇందుమూలంగా రద్దు చేయడమైనది.

కె. ఎల్. మోహన్ పూరియా,
కార్యదర్శి, భారత ప్రభుత్వము